విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 29, నవంబర్ 2024

అధికారుల సమిష్టి కృషితోనే అభివృద్ధి ..

విశాలాంధ్ర-తాడిపత్రి: అధికారులందరూ సమిష్టిగా కృషి చేస్తేనే తాడిపత్రిని మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దగలమని ఎమ్మెల్యే జేసీ. అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్వగృహం నందు ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితర అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలకు సంబంధించి ఉన్నతాధికారులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కారం చేస్తానని అన్నారు. పారిశుధ్య సమస్యలని పరిష్కరించ దానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచిం చారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయొచ్చని అన్నారు. సిబ్బంది కొరత ఉన్నచోట్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడకుండా ప్రత్యా మ్నాయ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

వర్షం కురిస్తే భయం గుప్పిట్లో బేడా బుడుగా జంగం ప్రజల బతుకులు

విశాలాంధ్ర- రాయదుర్గం అర్బన్: రాయదుర్గం మండలం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ఇంటి స్థలాలు ఇవ్వాలని ధర్నా చేపట్టి వినతిపత్రం అందజేశారు. రాయదుర్గం తాలూకా సీపీఐ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ రాయదుర్గంలోనే ఉంటున్న బేడా బుడగ జంగం ప్రజలు గత 60 సంవత్సరాల నుండి రాయదుర్గం పట్టణంలోనే జీవనం సాగిస్తున్నప్పటికీ ఇంతవరకు వారికీ ఎటువంటి ఇంటి స్థలాలు ప్రభుత్వం నుండి లబ్ధి పొందలేదన్నారు. ఇంటి బాడుగ కట్టుకునే స్తోమత లేక బొంతదేరాల్లో తరచూ విష పురుగులు, ఎలుకలతో భయంభయంగా జీవిస్తున్నారన్నారు. వర్షం వస్తే పిల్లలతో పాటు తడిసి అనారోగ్యం పాలవుతున్నారని ఓ చోట ఇంటి స్థలాలు ఏర్పాటు చేసి వారికీ న్యాయం చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తాహసిల్దార్ చిట్టిబాబును అభ్యర్థించగా వారు సానుకూలంగా స్పందించారన్నారు. తదుపరి బుడగ జంగాలు 40 కుటుంబాలు అడుక్కున్న డబ్బులతో రాయదుర్గం పట్టణం శివారులో మల్లాపురం రూట్ కొండా ప్రాంతంలో వారం రోజులుగా దాదాపు రూ.3.50 లక్షలు ఖర్చు చేసి గుండ్లను తొలగించి దేరాలు వేసుకోవాలని మునపటి దేరాలను తొలగించు కున్నారన్నారు. ఉదయాన్నే దేరాలు వేసుకోవాలని ఆ సదర్ చేసుకున్న ప్రాంతంలో వెళ్ళగా ఇక్కడ ఈ స్థలం మాకు కేటాయించారాని వేరే వాళ్ళు ఆ స్థానిక ప్రజల సంఘం బోర్డు పికి వారి బోర్డును ఏర్పాటు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశ్యారు. ప్రస్తుతం బేడా బుడగ జంగం ప్రజలు చిన్న పిల్లలతో ఉండడానికి గూడులేక రోడ్డుపాలు అయ్యారని తెలిపారు. బేడ బుడగ జంగం ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి, ఆ సంఘం గుర్తింపు లేకపోవడంతో వారి పదవ తరగతిలో 500 పైగా ఉత్తీర్ణత మార్కులు సాధించిన కులం గుర్తింపు లేకపోవడంతో పిల్లలు చదువులకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. మంచి చదువులు చదివిన ఉద్యోగాలు లేవు వారి బ్రతుకు వర్ణనాతీతం అన్నారు. పది సంవత్సరాలకు పైగా వారు ప్రభుత్వానికి విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు ఆధార్ కార్డులో ఓటర్ గుర్తింపు కార్డులతో సహా ప్రతి ఒక్కటి ప్రతి కుటుంబానికి ఉన్నప్పటికీ ఇన్ని సంవత్సరాల్లో ఏ ప్రభుత్వం కూడా వారివైపు కన్నెత్తి చూడలేదన్నారు. రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు రేషన్ అందడం లేదన్నారు. రేషన్ కార్డుల మంజూరు చేయాలని కోరారు. రూ. 5 లక్షలతో ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించి ఇవ్వాలని విన్నవించారు. కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి అర్ధాంత రంగా ఆగిపోయిన పిల్లల చదువులకు తోడ్పడాలని ప్రభుత్వం నుంచి వర్తించే పథకాలు వారికి అందేలాగా చూడాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్, ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు, తిప్పేస్వామి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాయదుర్గం తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి, బేడ బుడగ జంగం ప్రజలు నాగయ్య, వన్నూరుప్ప, తదితరులు పాల్గొన్నారు.

రేపు ముఖ్యమంత్రి పర్యటన.. విజయవంతం చేయాలి

లోటుపాట్లు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి
కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ పి.జగదీష్

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా, బొమ్మనహాళ్ మండలం, నేమకల్లు గ్రామానికి రానున్నారని, ఆ పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నేమకల్లు గ్రామానికి ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో గ్రామంలో హెలిప్యాడ్ స్థలాన్ని, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లబ్ధిదారుల గృహాలను, నేమకల్లు ఆంజనేయస్వామి దేవాలయాన్ని, నేమకల్లులో గ్రామసభ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించి, సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో ఎస్పీ జగదీష్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, ఎలాంటి లోటు పాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సీఎం పర్యటన కోసం పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులు బ్యారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి వెళ్లే రూట్ మ్యాప్‌లను పక్కాగా సిద్ధం చేయాలన్నారు. సౌండ్ సిస్టం, ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని సమాచార శాఖ అధికారికి, శానిటేషన్‌ను నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అత్యవసర సేవలకు డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు, అగ్ని మాపక వాహనము ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలిగించకుండా, హంగు ఆర్భాటాలకు పోకుండా సజావుగా గ్రామ సభను నిర్వహించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, జెడ్పి సీఈవో వెంకటసుబ్బయ్య, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్, సర్వే ఏడీ రూప్ల నాయక్, అనంతపురం మున్సిపల్ కమిషనర్ నాగరాజా, డీఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, బొమ్మనహాళ్ తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్, వైద్య, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, అగ్నిమాపక, ఫారెస్ట్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాళ్ల తిమ్మారెడ్డి రాజీనామా

విశాలాంధ్ర-డి.హిరేహాల్: నా వ్యక్తిగత కారణాల వల్ల వైసిపి జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాళ్ల తిమ్మారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నా రాజీనామా పట్ల ఎవరి ఒత్తిడి లేదన్నారు. రెండేళ్ల క్రితం అప్పటి వైసిపి అధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి సహకారంతో ఆ పదవి వచ్చిందన్నారు. తన రాజకీయ జీవితంలో ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బంది హాని తల పెట్టలేదని, ప్రజా సంక్షేమ కోసం తన శక్తి వంచన కృషి చేశానే తప్పా కీడుచేసిన దాఖలాలు లేవన్నారు. వైసిపికి రాజీనామా చేసిన మాత్రాన ప్రజా సేవ నుండి తప్పుకొన్నట్టు కాదన్నారు.

ఇద్దరు అదృశ్యం...

విశాలాంధ్ర-బెలుగుప్ప : మండలంలో ఇద్దరు అదృశ్యమైనట్లు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్సై శివ తెలిపారు. దిద్దేకుంట గ్రామానికి చెందిన సింబల్ అనిల్ కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసు కుంటానంటూ సెల్ఫీ వీడియోలో పంపడం కలకలం రేపింది బాధ్యుడు తండ్రి తిరుస్వామి ఫిర్యాదు చేశారు. అలాగే గ్రామానికి చెందిన హిందూ అనే వివాహిత రెండు రోజుల నుంచి కనిపించడం లేదని భర్త అశోక్ ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

గిరిజన పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: గురుకుల ట్రైబల్ పాఠశాలలోనే రెగ్యులర్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్ నాయక్ అన్నారు. గురువారం బొమ్మనహాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. పాఠశాలలోనే రెగ్యులర్ ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వాలని, అలాగే కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు రెగ్యులర్ చేయాలని కోరారు. విద్యార్థులకు బోధన లేక సిలబస్ ఆగిపోతున్నదన్నారు. ప్రభుత్వాల చిన్న చూపుచూస్తూ గిరిజనుల పాఠశాలలకు నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థులతో కలిసి ఈనెల 30వ తేదీన పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రాము, శ్రీను, భాస్కర్, అశోక్, మణి, రామకృష్ణ, చంద్రశేఖర్ నాయక్, అంజి నాయక్, ధరణి కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

విశాలాంధ్ర-బుక్కరాయ సముద్రం : ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వలసల్ని నివారించడానికి చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను కేంద్ర జలశక్తి అభియాన్ బృందం సభ్యులు అరుల నందన్ గురువారం తనిఖీ చేశారు. బుక్కరాయ సముద్రం గ్రామపంచాయతీలో చేపట్టిన ఫారం ఫండ్ పనులను , మ్యాంగో ప్లాంటేషన్, డగ్ వుట్ ఫారం ఫండ్ తనిఖీ చేసి రైతులకు ,అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఓపెన్ ఏర్ జైల్ పరిసర ప్రాంతంలో ఉన్న చింత చెట్ల చుట్టూ చేపట్టిన ట్రెంచ్ పనులను పరిశీలించారు. టెక్నికల్ ఆఫీసర్ షరీఫ్‌ఖాన్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ,మైనర్ ఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, బుక్కరాయసముద్రం ఎంపీడీవో సాల్మన్, ఏపీవో పోతులయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ శైలజ పాల్గొన్నారు.

మాతృ శిశు మరణాలు అరికట్టాలి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి అధ్యక్ష తన సెప్టెంబర్ అక్టోబర్‌లో జిల్లాలో జరిగిన 3 మాతృమరణాలు 6 శిశు మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ సిబ్బందితో గురువారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈబిదేవి మాట్లాడుతూ మాతృ మరణాలు శిశుమరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణం కానీ మాతృ మరణం జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా తగిన చర్యలు తీసుకోవా లన్నారు. గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడియస్. ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ వారు సంపూర్ణంగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధపడకుండా చూడాలని ఆదేసించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. ఈ సమావేశంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు రవికుమార్. డా.శంకర్ నారాయణ, మత్తు మందు నిపుణులు డా.అరుణలత, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.శంకర్ నారాయణ పాల్గొన్నారు.

సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడు పూలే

మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-అనంతపురం : శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏపీఎస్ఆర్టీసీ కడప జోన్ చైర్మన్ పూల నాగరాజు, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, డిఆర్ఓ ఏ.మాలోల జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో మార్పు తెచ్చిన, స్ఫూర్తి నింపిన వ్యక్తు లను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. అణగారిన వర్గాలను సమాజం లో వేరుచేసి చూస్తున్న రోజుల్లోనే మహాత్మా జ్యోతిబా పూలే సమాజంలో మార్పులను తీసుకురావాలని తను, తన భార్యతో మాత్రమే తన మొట్టమొదటి ప్రయాణాన్ని ప్రారంభించారన్నారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో సామాజిక అంతరాలు తొలగించేందుకు దేశంలో మొట్టమొదటి సారి ప్రయత్నం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి పాల్గొన్నారు

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు

విశాలాంధ్ర-యాడికి: పద్మశాలీలు రాజకీయపరంగా అన్ని రంగాల్లో రాణించాలని పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు పేర్కొన్నారు. గురువారం ఉదయం యాడికి మార్కండేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన పద్మశాలీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లక్ష్మి నరసింహులు పూలహారాలు, శాలువాలతో పద్మశాలీలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహులు మాట్లాడుతూ పద్మశాలీలు ప్రతి రంగంలో రాణించి ఎదగాలని చేనేత వృత్తే కాకుండా పిల్లల చదువులు, ఉద్యోగాలలో, రాజకీయపరంగా ఎదగాలన్నారు. చేనేత రంగంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియజేస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు, మీలాంటి పెద్దల సహకారంతో పద్మశాలిల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పుత్తాఎర్రిస్వామి, సహాయ కార్యదర్శి జక్కా వెంకట రామయ్య, కార్యదర్శి జానపాటి సత్యనారాయణ, యాడికి పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ స్వామి, వైస్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాసులు, కోశాధికారి పణి బాబు పాల్గొన్నారు.

డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీతో చేతులు కలిపిన ఎక్స్ ఆర్మీ ఉద్యోగులు

విశాలాంధ్ర-అనంతపురం: నగరంలో గత రెండు వారాలుగా నో టు ప్లాస్టిక్ బ్యాగ్స్ కార్యక్రమం కింద లక్ష బట్ట బ్యాగులు ఉచితంగా నగర ప్రజలకు పంచుతూ వారిలో అవగాహన కల్పిస్తూ విశేష స్పందన లభించిన అనంతపురం అనిల్ కుమార్ కార్యక్రమానికి గురువారం మాజీ సైనిక ఉద్యోగస్తులు వారితో చేతులు కలిపారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగి షేక్ అన్నా మాట్లాడుతూ... సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం వల్ల నగరానికి నగర ప్రజలకు జరిగే నష్టం వల్ల పర్యావరణ కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని అందువలన నగర ప్రజలకు అలాగే పారిశుధ్య కార్మికులకు చెప్పలేని నష్టం జరుగుతుందని గ్రీన్ ఆర్మీ చేస్తున్న లక్ష బ్యాగుల మహా యజ్ఞంలో పాలుపంచుకుంటున్నామన్నారు. దేశ పరిరక్షణ కోసం మేము బార్డర్లో పనిచేస్తుంటే పర్యావరణ పరిరక్షణ కోసం డిస్కవర్ అనంతపూర్ గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనంతపూర్ అనిల్‌కుమార్ ప్లాస్టిక్ బ్యాగ్స్ నిషేధించాలన్న ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ బట్టల సంచులను వితరణ చేయడం అభినందనీయమన్నారు. అనంతపూర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ పాతూరులోని మార్కెట్లో సుమారు రెండున్నర వెయ్యి బట్ట బ్యాగులు ప్రజలకు గ్రీన్ ఆర్మీ సభ్యులు మాజీ సైనికులు పంచడం పట్ల సంతోషంగా ఉందన్నారు. మాజీ సైనిక్ ఉద్యోగులు భాష, గ్రీన్ ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు.

పూలే సేవలు ఎనలేనివి..

విశాలాంధ్ర-గుంతకల్లు: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు స్థానిక బిఎస్పీ కార్యాలయంలో ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ బైనేని శ్రీనివాసరాజు హాజరయ్యారు. ముందుగా పూలే చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బైనేని శ్రీనివాస రాజు మాట్లాడుతూ " భారతదేశపు మొట్టమొదటి సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త, దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన పోరాట యోధుడు మహాత్మ జ్యోతిబాపూలే" అని కొనియాడారు, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను నిర్మూలించడం కోసం "గులాంగిరి"ని రచించారని అన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు యం. జామిని,బైనేని లక్ష్మి నరసమ్మ, నాగవేణి,నాయకులు యం. ముద్దుక్రిష్ణ,బందే నవాజ్, సాధిక్, సీనియర్ నాయకుడు అమీర్, మెకానిక్ భాషా పాల్గొన్నారు.

అంటరానితనంపై పోరాడిన యోధుడు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : సంఘసంస్కర్త, సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై నిరంతరం పోరాడిన మహనీయుడు మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. పట్టణంలో టీడీపీ వైసీపీ, కుల సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు పలువురు పూలేకు గురువారం ఘన నివాళులు అర్పించారు.

పూలే అడుగుజాడల్లో నడుద్దాం

విశాలాంధ్ర-శెట్టూరు : మహాత్మా జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడుద్దామని దళిత యువ నాయకుడు ఎమ్మెస్ రాయుడు పేర్కొన్నారు. గురువారం ఆర్డీటీ పాఠశాలలో పూలే వర్ధంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగ వివక్ష జాతి వివక్ష లేని సమసమాజ స్థాపనకు పరితపించే జీవితాన్ని అంకితమిచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ కండక్టర్ వన్నూరుస్వామి, తిప్పేస్వామి, కె.వన్నూరుస్వామి, ప్రవీణ్, రవి కిరణ్ దుర్గేష్, నాగభూషణ్, సిద్ధు, బాబు, ప్రశాంత్, మైలారి, ఎంద్రకాయ బాబు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశా జ్యోతి పూలే

విశాలాంధ్ర-ఉరవకొండ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని వజ్రకరూరు మండలం చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ కొనియాడారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉద్యమ కర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహాత్మ పూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన మహాగొప్ప సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు.

పయ్యావుల కేశవను సన్మానించిన నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్

విశాలాంధ్ర-పుట్లూరు.. రాష్ట్ర ఆర్థిక శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆది నారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు డైరెక్టర్ పదవి కోసం సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధి హామీ నిధులు దారి మళ్లించొద్దు

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర-పుట్లూరు: ఉపాధి హామీ నిధులు దారి మళ్లించకుండా కూలీలకు పనులు కల్పించి వలసలను నివారించాలని శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్‌లు డిమాండ్ చేశారు, మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు, కార్యక్రమానికి మునిస్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐశింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం శ్రీనివాసులు హాజరయ్యారు, అనంతరం వారు మాట్లాడుతూ! ఉపాధి హామీ నిధులు అభివృద్ధి పనులకు దారి మళ్లించకుండా కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని, డిమాండ్ చేశారు, ఉపాధి పనులు కల్పించనందున కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి ప్రమాదాలకు గురై ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఉపాధి పనులు కల్పించి కూలి రేట్లు పెంచి పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు, కరువుకు చిరునామా శింగనమల నియోజకవర్గం, ఇట్లాంటి పరిస్థితుల్లో ఉపాధి పనులు కల్పించకపోవడం సోచనీయమని, తక్షణమే ఉపాధి పనులు కల్పించాలని, డిమాండ్ చేశారు.

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక... మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం నూతన కమిటీని ఎన్నుకున్నారు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం శింగనమల మండల అధ్యక్ష కార్యదర్శులుగా మునిస్వామి, ఓబులపతి, సహాయ కార్యదర్శిలుగా రూప్లా నాయక్, జయరాం నాయక్‌లను, 8 మంది కార్యవర్గ సభ్యులు గాను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మధు యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రశేఖర్,నేత కార్మిక సంఘంనేసే మధు, రామసుబ్బారెడ్డి, రామాంజనేయులు, నారప్ప, వెంకట రాముడు పాల్గొన్నారు.

దుర్గంపై కరుణ చూపండి : బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందునూరు నాగరాజు

విశాలాంధ్ర-రాయదుర్గం: కరువు సీమలో వెనుకబడిన ప్రాంతం దుర్గంపై కరుణచూపాలని, అక్రమార్కుల ఆట కట్టించి ప్రకృతి సంపద ప్రజల ఆస్తులను కాపాడాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందునూరు నాగరాజు గురువారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. కరువు ప్రాంతమైన రాయదుర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడురావటం సంతోషించదగ్గ విషయమని, ఈ పర్యటన దుర్గం వాసుల్లో సంబరం నింపాలని భరోసా కల్పించాలని ఆకాంక్షించారు. కరువు విలయతాండవం చేస్తూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్న ఈ ప్రాంతాన్ని గత ప్రభుత్వాలు ప్రస్తుత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. ముఖ్య మంత్రి పర్యటనతోనైనా ఈ ప్రాంతం రూపురేఖలు మారాలని ఈ ప్రాంత వాసులు ఆశలు పెట్టుకున్నారని అన్నారు. రాయదుర్గం ప్రాంతంలో ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ కొంతమంది రాజకీయ నేతలు పాలకులు దోపిడీ కారణంగా ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు సాగు తాగునీటి రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని గార్మెంట్స్ పరిశ్రమ ఈ ప్రాంతంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు ఆర్థిక చేయూత కరవటంతో గార్మెంట్స్ రంగం కుదేలవుతోంది మట్టి ఇసుక కలప వంటి వాటిని దోపిడీ చేస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు.డిహి రేహాల్ గుమ్మగట్ట ప్రాంతాల నుండి ఇసుక మట్టి నిత్యం కర్ణాటక కు వెళ్తోంది వీటిని అరికట్టేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు. చేయాలన్నారు గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరిట రైతుల నుంచి భూములు లాక్కొని రైతుల నోట్లో మట్టి కొట్టి కోట్ల రూపాయలు కాజేసిన విషయంపై పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సైతం ఈ విషయంపై లోతుగా విచారిస్తామని అసెంబ్లీలోనే ప్రకటన చేశారు. జరుగుతున్న అక్రమ మైనింగ్ గురించి. సిబిఐ విచారణ జరపాలని కనేకల్ హెచ్ ఎల్ సి పరిధిలో 35 వేల హెక్టార్లకు పైగా కాలువలు ఆధునిక కరుణ సిబ్బంది కొరత చివరి భూములకు నీరు అందక ఏటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కనేకల్ నుండి రాయదుర్గం పట్టణానికి త్రాగునీరు అందిస్తున్న మరమ్మత్తులు గురవడం పరివేక్షణ లేకపోవడంతో నీటి సరఫరా పట్టణ వాసులకు ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్యలన్నీ ప్రత్యేక దృష్టితో పరిష్కరించే విధంగా చూడాలని ముఖ్యమంత్రి ని కోరారు.

పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కణేకల్లు: పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా కూడా ఇకపైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కనేకల్ సబ్ పోస్ట్ మాస్టార్ పి.మురళి మోహన్ తెలిపారు. కనేకల్ తపాల శాఖ కార్యాలయంలో ఖాతాదారులకు తపాలా శాఖలో బ్యాంకులో మాదిరిగానే రూ.200లతో ఖాతా ప్రారంభించవచ్చు అని, దీంతో ఖాతాదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేషనల్ పెయియింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా అందుతాయని బ్యాంకులో అయితే కనీసం రూ.500లు లేదా వెయ్యి రూపాయలు డిపాజిట్ చేయాలన్నారు. అలాగే ఖాతాదారులు ఎక్కడా తిరగాల్సిన పని లేకుండా లబ్ధిదారులకు పథకాలు అందుతాయని. అలాగే ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఏపి గూగుల్లో ప్లే స్టోర్‌లో డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. ప్రతి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో ఓపెన్ చేసుకోవచ్చు ఏసీ ద్వారా పోస్టల్ సర్వీస్ సంబంధించిన ఏసీ సుకన్య సమృద్ధి యోజన రికరింగ్ డిపాజిట్ ఆరో పబ్లిక్ ప్రాఫిట్ అండ్ పండు సేవింగ్ అకౌంట్ పిఎల్ ఆర్పిఎల్ఐ ఇన్సూరెన్స్ కట్టుకోవచ్చు. అలాగే మొబైల్ రీఛార్జ్ చేసుకోవచ్చు, అలాగే పండ్ ట్రాన్స్ఫర్ చేసుకోవచ్చు, ఉపాధి హామీ పథకాలు గ్యాస్ రాయితీ అలాగే 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఫోన్ నెంబర్ ద్వారా ఆధార్ కార్డు ఉంటే పోస్టల్ ఐపిపి అకౌంటు రూ.200లతో ప్రారంభించవచ్చని తెలిపారు.

న్యూట్రి గార్డెన్‌పై విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం : జిల్లా విద్యాశాఖ ఎంపిక చేసిన 100 మంది పాఠశాల విద్యార్థులకు పెరటి తోటల పెంపకంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డి పల్లి లో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు . సమావేశానికి కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి కోఆర్డినేటర్ మల్లీశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరటి తోటల్లో పండించుకున్న కూరగాయలు ఆకుకూరలు తినడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. మనిషికి కావలసిన విటమిన్లు, పోషకాలు పెరటి తోటలో పెంచుకోవచ్చున్నారు. శాస్త్రవేత్తలు కిషోర్, మాధవి పాల్గొన్నారు.

పాడి పెంపకంతో ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-రాప్తాడు: పాడి పెంపకంతో కుటుంబం అన్ని విధాలా ఆర్థికాభివృద్ధి చెందుతుందని డి.ఎల్.డి.ఏ కార్యనిర్వాహణాధికారి టి.వి.సుధాకర్ అన్నారు. గురువారం గాండ్లపర్తి గ్రామంలో వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ సోమేశ్వరి ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ దూడలు త్వరగా ఎదకురావడానికి జున్ను పాలు, మేత, దాణా ప్రాముఖ్యత, తదితర మెలుకువలు పాటించాలన్నారు. నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకు రానివి లాంటి సుమారు 36 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణ మందులు 36 వాటికి తాపారు, గ్రామంలోని పశువులలో చూడి , పాడి పశువులలో మంచి కట్టు శాతం రావటానికి ఆఖరు దశలో ఉన్నపుడు కృత్రిమ గర్భధారణ చేయిస్తే మాత్రమే చూడి నిలుస్తుందని, సుమారు 10-15 ఎద లక్షణాలు ఉన్నప్పటికీ, 2,3 చూపినా ఆ పశువు ఎదలో ఉందని రైతు గమనించాలన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ 90% ఖచ్చితత్వం ఉన్న, లింగనిర్ధరిత వీర్య ఎద సూదులను గతంలో వేశామన్నారు. కార్యక్రమంలో రాప్తాడు ఏడీ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ సోమేశ్వరి, ఏహెచ్‌ఏలు సురేష్, ఉమాశంకర్, దివ్యశ్రీ, గోపాలమిత్ర శివయ్య పాల్గొన్నారు.

చింతల వెంకటరమణ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని శ్రీ చింతల వెంకట రమణ స్వామి దేవస్థానంలో గురువారము అనంతపురం డివిజన్ తనిఖీ అధికారి ఎం వన్నూరు స్వామి పర్యవేక్షణలో ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో శాశ్వత హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాశ్వత హుండీ లెక్కింపులో దాదాపు 9,21,152/- రూపాయలు వచ్చిందన్నారు. గత సంవత్సరం హుండీ లెక్కింపులో 17,28,408 రూపాయలు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణ స్వామి అయ్యంగార్, చింతల రాయన, దామోదర్ దాస్, పరిశే చంద్రశేఖర్, రంగయ్య, వెంకటేశ్వర్లు సేవా కమిటీ సభ్యులు 40 మంది పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ఆకుంఠిత దీక్షతో విధులు నిర్వర్తించండి

పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశం

విశాలాంధ్ర-ధర్మవరం : నేరాల నియంత్రణకు జిల్లాలోని పోలీసులు అధికారులు, సిబ్బంది అకుంఠిత దీక్షతో తమ విధులను నిర్వర్తించాలని ఎస్పీ వి.రత్న తెలిపారు. గురువారం పట్టణంలోని పోలీస్ గెస్ట్ హౌస్‌లో జిల్లాలోని పోలీస్ అధికారులకు నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, పోక్స్, గ్రేవ్, నాన్ గ్రేవ్ మర్డర్ కేసులు సమీక్షించడం జరిగిందని,అందరూ టీం వర్క్ గా పనిచేసి పోలీస్ గౌరవాన్ని పెంచాలి అని తెలిపారు.నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు అందరూ గట్టిగా కృషిచేసి విజయాన్ని సాధిస్తే, పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వాసనీయత పెంచే విధంగా చూడాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వారిగా కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. చాలాకాలం పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తులను త్వరితగతిన పూర్తి చేయుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీ, మర్డర్, ఫోక్సో, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ అధికారులు పూర్తిగా దృష్టి పెడితే క్రైమ్ రేట్ తగ్గే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. చోరీ కేసులపై దృష్టి సారించి జరిగిన వెంటనే కేసును చేదించే విధంగా పోలీసులు పనిచేయా లన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారు నడవడిక సరిగా లేక మళ్ళీ నేరాలకు పాల్పడుతుంటే అటు వంటి వారిపై సీట్ ఓపెన్ చేయాలని ఆదేశించడం జరిగిం దన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సందర్శనలు, పల్లె నిద్ర కార్యక్రమాలు మరింత వేగవం తంగా చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. అక్రమ మద్యం, గంజాయి, కోడిపందాలు, మట్కా, నాటు సారాయి, వంటివి పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగిందన్నారు దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న కేసులపై దృష్టి సారించినప్పుడే పోలీస్ శాఖకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఫ్యాక్షన్ గ్రామాలను గుర్తించి, అక్కడ ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని, సమస్యలు పునరావతం కాకుండా తగిన జాగ్రత్తలు పాటించే అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులను నిర్వహించాలని తెలిపారు. మహిళా పోలీసులతో వారానికి ఒకసారి పోలీస్ అధికారులు తప్పనిసరిగా తమతమ పోలీస్‌స్టేషన్లో సమావేశాలను నిర్వహించాలని తెలపడం జరిగిందన్నారు. పోలీస్ ప్రతిష్టను పెంచే విధంగా ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి సంఘం ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి చర్యలు

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి: సాగునీటి సంఘం ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ సాగునీటి సంఘాల ఎన్నికలపై ముందస్తు ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొన్ని సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆమోదం తెలిపి ఉదన్నారు. జిల్లాస్థాయిలో మైనర్ ఇరిగేషన్ 214 సంఘాలు ఉన్నాయని, మీడియం ఇరిగేషన్ సంఘాలు 16 ఉన్నాయని మొత్తం 230 సంఘాలు ఉన్నాయని తెలిపారు. డిసెంబరు 5 వ తేదీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.. సాగు నీటి సంఘాలకు 8వ తేదీ, ప్రాజెక్టు కమిటీలకు 14వ తేదీ ఎలక్షన్ జరగనున్నట్లు వెల్లడించారు. సాగునీటి సంఘాల ఎన్నికలు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. డీఆర్ఓ విజయ్ సారథి ఉప కార్యనిర్వహక ఇంజనీర్ గంగాద్రి, ఏఈఈ జమునా బాయ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్న శిక్షణా తరగతులు రద్దు చేయాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్, లీడర్షిప్ శిక్షణ తరగతులు తక్షణం రద్దు చేసి నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వేసవిసెలవుల్లో శిక్షణా తరగతులను నిర్వహించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడి మధ్య నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ శిక్షణా తరగతులలో ఇదివరకే పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు, ఈరోజు శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు మానసిక ఒత్తిడి భరించలేక ప్రాణాలు వదలడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయులు ప్రాణాలు వదలుతున్నా శిక్షణా తరగతులను రద్దు చేయకపోవడం దారుణమన్నారు. పాఠశాలలలో రోజు రోజుకు వివిధ రకాల బోధనేతర పనులతో ఉపాధ్యాయులు సతమతమవుతూ కృంగిపోతున్నారని తెలిపారు. ఒత్తిడి మధ్య రెసిడెన్షియల్ శిక్షణ పేరుతో అరకొర వసతులు కలిగిన మారు మూల శిక్షణ కేంద్రాలలో వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచకుండా నిర్బంధించి ఉపాధ్యాయులకు శిక్షణలు ఇవ్వడం సమంజసం కాదన్నారు. వయసు పైబడిన, అనారోగ్య సమస్యలు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ఉపాధ్యాయులు, మహి ళలు, చంటి పిల్లలు కలిగిన ఉపాధ్యాయులు శిక్షణ కేంద్రాలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే శిక్షణలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టియు జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని తెలిపారు. వేసవి సెలవుల్లో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణా తరగతులను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్, మురళి, శివయ్య, సందీప్, గోవర్ధన్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, రహీం, రామ్మోహన్, లాలూ సాబ్, షఫీ, ముషీర్ అహ్మద్, సుదర్శన్ గోపాల్, రమణయ్య, ముబారక్ అలీ ఖాన్, వరలక్ష్మీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గజనాన్య పట్టు శాలి సంఘం ప్రాధాన్యత కల్పించండి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో తరతరాల సాంప్రదాయం కలిగిన గజనాన్ని పట్టుసాలే సంఘానికి ప్రాధాన్యత ఇవ్వాలని గజనాన్య పట్టు సాలి సంఘం వారు కోరారు. గురువారం వారు సమావేశం నిర్వహించి పలు విషయాలను తెలియజేశారు. ధర్మవరం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన పాలక వర్గంలో గజనాన్య పట్టుసాలే వర్గీయులకు ప్రముఖ స్థానము ఉండేది అని,ప్రస్తుతం విడుదల చేసిన నూతన పాలక వర్గంలో తమ వర్గీయులకు ఏమాత్రం స్థానము కల్పించలేదని నిరసన వ్యక్తం చేశారు.ఈ కమిటీ తాత్కాలికమైన గాని ధర్మవరం పట్టుసాలి సంఘం వారు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. గత 150 సంవత్సరాల నుండి ధర్మవరం చరిత్రలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం, ధ్వజారోహణం సంబంధించి శ్రీ చెన్న కేశవ స్వామి దేవస్థానంనకు శమీ నారాయణ స్వామి దేవస్థానం నుంచి నుంచి పటము రావడం ఆనవాయితీ అని, గజనాన్య పట్టు శాలి సంఘం వారు కళ్యాణోత్సవం పట్టు వస్త్రములు తెప్పోత్సవం కార్యక్రమంనకు శ్రీ సెమీ నారాయణస్వామి కల్యాణోత్సవం, లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం శ్రీ గజనాన్య పట్టు శాలి సంఘం ఆధ్వర్యంలో జరుగును అని తెలిపారు. నూతన నూతన కమిటీ నియమిం చిన వారు గజనాణ్య పట్టు శాలి సంఘం వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

విభజన హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ,ఏపీ కి ప్రత్యేక హోదా విభజనహామీలు అమలు చేయాలనీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అధిక ధరలు తగ్గించాలని పేదరికం నిర్మూలించాలని కోరుతూ రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ,ఆర్ ఎస్ పి పి ఎస్ యు విద్యార్థి సంఘం సెంట్రల్ కమిటీల ఆధ్వర్యంలో నవంబర్ 28 వ తేది దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పార్లమెంటు మార్చ్ విజయవంతంగా జరిగిందని పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజు నరేంద్ర , సుబ్బారాయుడు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ 2014లో మేకింగ్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా అనిచెప్పి దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే , ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పించి,పేదరికానీ నిర్మూలన చేస్తామని, అధిక ధరలు నియంత్రించి పేదలకు అందుబాటులోకి తెస్తామని ఇస్తామని, ఉద్యోగ కల్పనకోసం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకపోగా వున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డున పడే విధంగా చేయడం అన్యాయం అన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని కోరారు. ధరలు నియంత్రణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు ఈకార్యక్రమంలో ఆర్ ఎస్ పిపి ఎస్ యు నాయకులు కళ్యాణ్, శ్రీనివాసులు, నందకిషోర్, గునవారన్, నరసింహ, భాస్కర్, గోపి రాంచరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పన్నులు వెంటనే చెల్లించండి

విశాలాంధ్ర-ధర్మవరం: పురపాలక సంఘమునకు చెల్లించవలసిన అన్ని పనులను వెంటనే చెల్లించి మునిసిపల్ ఆదాయ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గురువారం ఒక ప్రకటలో ప్రజలను కోరారు.. 2024-25 సంవత్సరమునకు సంబంధించిన పాత బకాయిలు వసూలు చేయు నిమిత్తం సచివాలయ సిబ్బందితో పాటు కార్యాలయ సిబ్బంది,వార్డుల యందు వసూలు నిమిత్తం తిరుగుతున్నందున, పన్ను చెల్లింపు దారులు, సచివాలయ సిబ్బందికి పురపాలక సంఘ సిబ్బందికి సహకరించి పనులు చెల్లించాలని తెలిపారు. ఆస్తి పన్నులు, నీటి కులాయి పన్నులు, ఖాళీజాగా పన్నులు కట్టి తప్పనిసరిగా రసీదు పొంది పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు,

అపార్ ప్రక్రియ 70.71 శాతం పూర్తి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు ప్రవేశపెట్టిన అపార్ అనే ప్రక్రియ ధర్మవరం డివిజన్లో ఈనెల 28వ తేదీ నాటికి 70.71 శాతం నమోదైందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్లోని ఏడు మండలాలలో అపార్ నమోదు ప్రక్రియలో భాగంగా తాడిమర్రి మండలం 79.5 శాతము, కనగానపల్లి మండలం 75.9, బత్తలపల్లి మండలం 74.9, రామగిరి మండలం 67.7, ముదిగుబ్బ 66.7, చెన్నై కొత్తపల్లి 65.3, ధర్మవరం మండలం 64.9 శాతం నమోదు కావడం జరిగిందని తెలిపారు. మొత్తం డివిజన్ పరిధిలో 70.71 శాతము నమోదు అయ్యిందని, మిగిలిన వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ధర్మవరం మండలంలో అపార్ 66 శాతం నమోదు

విశాలాంధ్ర-ధర్మవరం అపార్ ప్రక్రియ ధర్మవరం పట్టణం రూరల్, ఎంఈఓ పరిధిలోని అన్ని మండలాలలో గల ప్రైవేటు, ప్రభుత్వ, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఈనెల 28వ తేదీ నాటికి 66 శాతం నమోదు కావడం జరిగిందని ఎంఈఓ రాజేశ్వరి దేవి తెలిపారు. గురువారం మాట్లాడుతూ ధర్మవరం మండలంలో 171 పాఠశాలలు కళాశాలలో నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు పట్టణము ,గ్రామీణ ప్రాంతాలలో గల ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు లో మొత్తము విద్యార్థులు 33,856 మంది కలరని తెలిపారు. అపార్ నమోదు ప్రక్రియ అక్టోబర్ 28వ తేదీన ప్రారంభమై నవంబర్ 28వ తేదీ నాటికి 22,424 అపార్ ఐడి జనరేషన్ పూర్తి కాగా, ఇంకనూ 11,432 మంది పెండింగ్ లో ఉన్నారని తెలిపారు. అపార్ ఐడి ద్వారా విద్యార్థి విద్యా విషయాలు డిజి లోకేర్ సిస్టం ద్వారా పొందుపరుస్తున్నామని తెలిపారు. నర్సరీ నుండి పీజీ వరకు విద్యార్థికి ఒకే ఐడి కార్డు ఉంటుందని తెలిపారు. దినవారి నివేదికను కలెక్టరేట్కు, స్థానిక ఆర్డిఓకు పంపుతున్నామని తెలిపారు.

శాంతినికేతన్ పాఠశాలపై చర్య తీసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని ధర్మవరం రహదారిలో ఉన్న శాంతినికేతన్ ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏపీఎస్ఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి, ఎంఈఓ జయచంద్రకు వినతి పత్రం అందజేశారు శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాలలో ఆ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యను బోధిస్తున్నారని విద్యార్థులతో అధిక ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నారు. బస్సు చార్జీలు కూడా అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నారు అన్నారు స్కూల్ బస్సుల్లో అధికంగా విద్యార్థులను ఎక్కించుకొని వెళ్తున్నారన్నారు ఈ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర-కదిరి : ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను గురువారం ఏపీ యూడబ్ల్యూజే జిల్లా నాయకులు పుల్లయ్య, బాబు, చంద్ర శేఖర్, నరసింహులు, ఫారుక్ కలిసి ఆయన్ను నివాసంలో కలసి ఆత్మీయంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటాలు చేస్తున్న యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని కొనియాడారు. జర్నలిస్టులు ఇటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పని చేస్తున్నారని తెలిపారు. సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు వెనక్కితీస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అనారోగ్యం, ప్రమాదవశాత్తు జరిగే సంఘటనల నేపథ్యంలో బాధిత జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలన్న సంకల్పంతో ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో సహాయ నిధిని ఏర్పాటు చేశామంటూ పలు సమస్యలను యూనియన్ ప్రతినిధులు ఎమ్మెల్యేకి వివరించారు. తమ వంతుగా విరాళం అందించాలని విన్నవించగా, ఎమ్మెల్యే సత్వరమే మానవీయ దృక్పథంతో స్పందించి రూ లక్ష విరాళాన్ని జర్నలిస్టుల సంక్షేమ నిధికి ఎమ్మెల్యే రూ.లక్ష అందజేశారు.

గ్రామ న్యాయాలయాల ఏర్పాటుపై న్యాయవాదులు విధులు బహిష్కరణ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలోని కోర్టు ప్రాంగణంలో గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేసారు. న్యాయవాదులు మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన గ్రామ న్యాయాలయాల వ్యవస్థ కక్షిదారులకు హక్కులను తీవ్రంగా హరించి వేస్తుందని, వాటి వల్ల కక్షి దారులకు లాభం కన్నా నష్టం ఎక్కువ అని, కోర్టుల్లో కేసులు పెండింగ్ పెరిగి పోవుటకు ప్రధాన కారణం ఉన్న కోర్టులకు తగిన సిబ్బంది, సకాలంలో జడ్జీల నియామకం లేకపోవడం, కోర్టుల సంఖ్య పెంచక పోవడం ప్రధాన కారణం అన్నారు. కావున జడ్జిలను సకాలంలో నియమించి కోర్టు సంఖ్యలను పెంచి కేసుల పరిష్కరించక కేసులు దిగువ కోర్టుల్లో పేరుకుపోతున్నాయని గ్రామ న్యాయాయలాలు ఏర్పాటు చేస్తే గ్రామాలలో బలవంతునికి ఆధిపత్యం పెరుగుతుంది కానీ, నిజమైన కక్షిదారునికి న్యాయం జరగదని పేర్కొన్నారు. అలాగే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుం దని, ప్రభుత్వం ఉన్న కోర్టులకు తగిన సహకారం అందిస్తే కేసులు త్వరగా పరిష్కారం చేయడానికి అందరు సిద్ధంగా ఉన్నారని అలా చేయకుండా గ్రామ న్యాయల యాలు ఏర్పాటు వెంటనే రద్దుచేయాలని నిరసన తెలియ జేస్తూ కోర్టు విధులను బహిష్కరించారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, వైఎస్ ఆర్సీపీ లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శి నాగరాజు, ముదిగుబ్బ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, ఆసిఫ్, నాగిరెడ్డి, మోహన్, అశ్వర్థ నారాయణ, బాలాజీ, హరి, విక్రాంత్ పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: జాతీయ లోక్ అదాలత్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు డిసెంబర్ 14 2024 వతేదీన పెనుకొండ స్థానిక కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సమితి, పెనుకొండ,అధ్యక్షులు టి.వాసుదేవన్, ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నారు, అందుకుగాను గురువారం సమావేశమును పోలీస్ అఫీషియల్స్, బార్ ప్రెసిడెంట్లు, న్యాయవాదులతో నిర్వహించారు. టి.వాసుదేవన్, చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సమితి, వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో కాంపౌండ్ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ఎన్ఐ యాక్ట్ కేసులు, మెయింటెనెన్స్ కేసులు, ప్రియులిటిగేషన్ కేసులు, పరిష్కరించాలని బార అసోసియేషన్ ప్రెసిడెంట్లకు, న్యాయవాదులకు, మరియు ఏజీపీ కి సూచించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం బుజ్జప్ప ,ప్రిన్సిపాల్ జూనియర్, సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు వెంకటేశ్వర్లు డి.ఎస్.పి , పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.ఈ సమావేశమందు పాల్గొన్న బార్ ప్రెసిడెంట్లు మరియు న్యాయవాదులు తమ కక్షదారులకు జాతీయ లోక్ అదాలత్ గురించి తెలియజేసి కక్షిదారులు విరివిగా పాల్గొని కేసులను రాజీపూర్వకంగా సత్వరంగా పరిష్కరించుకోవాలని ఈ కార్యక్రమం నందు వారు సూచించారు, మరియు ఈ కార్యక్రమంను మరింత జయప్రదం చేయాలని పోలీస్ అఫీషియల్స్ వారిఁ బార్ ప్రెసిడెంట్లకు న్యాయవాదులను కోరారు.

ఏపీయూడబ్ల్యూజే కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలోని శివాలయం వద్ద గల కమ్యూనిటీ భవనంలో గురువారం ఏపియు డబ్ల్యూజె కదిరి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో ప్రసాద్, కదిరి డివిజన్ సాక్షి ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడుగా జి.సతీష్ రెడ్డి (ఆంధ్రప్రభ),ఉపాధ్యక్షులుగా పి.ఫయాజ్ ఖాన్ (సాక్షి), ప్రభాకర్ (సూర్య), జనరల్ సెక్రటరీగా ఎస్.అబ్దుల్ ఘని (విశాలాంధ్ర), కార్యదర్శిగా ఎం.చంద్ర శేఖర్(వార్త), ఆర్గనైజింగ్ సభ్యుడిగా కె.బ్రహ్మయ్య (సీమ వార్త), గౌరవ సహాదారులుగా డి.నరసింహులు నాయుడు (ప్రజాశక్తి),సభ్యులుగా డి.శ్రీరాములు (ఆంధ్ర రేఖ), ఎస్.నరసింహులు (మనం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

ఘనంగా నాగుల గుడి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక మెయిన్ రోడ్డు ప్రభుత్వ హైస్కూల్ పక్కన ఉన్న పురాతన నాగుల గుడి శిధిలా వ్యవస్థకు చేరడంతో వాటి స్థానంలో తిరిగి నూతనంగా నాగలగుడిని గ్రామస్తులు ఏర్పాటు చేసి శాస్త్ర పద్ధతిలో పునః ప్రారంభించారు. ఇక్కడికి వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో ఎద్దుల రాముడు,జయ చంద్ర ,నాగరాజు, నారాయణ పాల్గొన్నారు.

మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

విశాలాంధ్ర-కదిరి : మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్‌ను దళిత సంఘం నాయకులు సన్మానించారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో చంద్ర శేఖర్ రాజశేఖర్ బాబు, ఆధ్వర్యంలో మహాజన జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎల్లంరాజు అధ్యక్షతన సన్మానం చేశారు. ముఖ్య అతిథులుగా అడ్వకేట్ నరసింహులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పుల్లయ్య, బాబు, చంద్రశేఖర్, అంజనేయులు, రామకృష్ణ హాజరయ్యారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ఉద్యమ పనితీరును ఆయన విధాన శైలి వ్యవహార శైలి జాతిపట్ల ఆయనకున్న అంకిత భావాన్ని కొనియాడారు. డైరెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్ని కల్పించిన హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు రుణపడి ఉంటానని, ఎస్సీ కార్పొరేషన్ నుండి రావలసిన నిధులు నియామకాలు ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, రెడ్డప్ప, రాజు, గంగాధర్, కళ్యాణ్, గోవిందనాయక్, భాస్కర్ పాల్గొన్నారు.

ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా...

విశాలాంధ్ర-కొత్త చెరువు : టీడీపీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం తలమర్లలో మృతి చెందిన కమ్మన్న కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి పరామర్శించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరత్న టిడిపి నాయ కులు ఖమ్మంనా, ప్రభాకర్, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం తలమర్లలో అనారోగ్యానికి గురై మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి కార్యకర్త రామాంజనేయులను పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ కార్యకర్తలతో కలిసి గురువారం పరామర్శించారు. చికిత్స అవసర నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురంలోని పిటిసి గ్రౌండ్లో ఈనెల 21వ తేదీన ఎస్జీఎఫ్-అండర్ 19 క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ధర్మవరం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని అయిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న తేజ్ దీపిక రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో చదువుతో పాటు క్రీడల పట్ల కూడా విద్యార్థులకు అభ్యాసాలు నిర్వహిస్తామని, జాతీయ, రాష్ట్ర పోటీలకు కూడా మా విద్యార్థినీలు ఎంపిక కావడం జరుగుతోందని తెలిపారు. నాణ్యమైన విద్యనందిస్తూ, ఆరోగ్య సూత్రాలను కూడా విద్యార్థులకు వివరిస్తూ, విద్య యందు కూడా మంచి ప్రతిభను కనబరుచుచున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ అధ్యాపకబృందం, తేజ్‌దీపికాకు అభినందనలు తెలియజేశారు.

ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడవు డిసెంబర్ 5

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ కూడా పరీక్ష ఫీజులు డిసెంబర్ 5వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చునని గురువారం డిఐఈఓ రఘునాథరెడ్డి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంకల్ప-2025 కార్యక్రమమును చేపట్టిందని, డిసెంబర్ 1వ తేదీ నుంచి ఫిబ్రవరి వరకు అమలు చేయు భాగంలో వెనుకబడిన విద్యార్థులకు సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకు స్టడీ అవర్స్ ఉంటాయని తెలిపారు. మార్చి 2024 నందు జరిగిన సమగ్ర శిక్ష వృత్తి పరీక్షల పాస్ మార్కుల జాబితాలు వచ్చాయని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వెంటనే తీసుకెళ్లాలని తెలిపారు. అదేవిధంగా అకాడమీ క్యాలెండర్ ప్రకారం యూనిట్ టెస్ట్-ఐవిను డిసెంబర్ 2వతేదీ నుండి 4వ తేదీ వరకు నిర్వహించాలని తెలిపారు.

జిల్లాలోని అడవులను కాపాడండి

విశాలాంధ్ర-బుక్కపట్నం: జిల్లాలోని అడవులు అగ్నికి ఆహుతి కాకుండా కాపాడాలని ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడ గురువారం జిల్లా ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. రాబోవు ఎండాకాలంలో సహజ వనరులైన అడవులకు నిప్పు పెట్టి తీరని నష్టం కలిగిస్తున్న వాటిని నివారించి ఫారెస్ట్ బిట్ల పరిధిలో ఒక ఫైర్ వాచర్ నియమించి పరిసర ప్రాంతాలలోని రైతులను పశువులు గొర్రెల కాపరులను వేటగాళ్లను అడవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, నిధులు వెచ్చించి అడవులను అభివృద్ధి పరచాలన్నారు నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక గ్రంథాలయాన్ని గురువారం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. సెస్సును వసూలు చేయుటకు గ్రంథాలయ అధికారి నాగరాజు కృషి చేయాలని ఆదేశించారు.

అంగనవాడి కేంద్రాలకు వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం బ్రాంచ్ పరిధిలో సిఎస్ఆర్ కార్యక్రమం ద్వారా హేమావతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి చిన్న కుర్చీలు, పెద్ద కుర్చీలు, జంమ్కణాలు అందజేశారు. ప్రాథమిక విద్య పిల్లల అభివృద్ధి కోసం అనువైన వాతావరణం ఏర్పాటు చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని అధికారులు తెలిపారు. ముఖ్య అతిథులుగా సిడిపిఓ శ్రీమతి శాంతి, సూపర్వైజర్ శ్రీమతి కమలమ్మ, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు జయకుమార్ సిఏజిఎల్ సంస్థ ప్రాంతీయ మేనేజర్ కె. ఘౌస్‌పీర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL CIVIL JUDGE &J.M.F.C AT PAVAGADA
O.S.NO.340/2022

EX.NO.34/2022

DH.R : Laxmi Narayanamma w/o.Pathanna, 55 Years R/o Volluru Nagala madike, Hobli, Pavagada Taluk.

Vls

J.D.R : I.V.Jayarama Reddy S/o Late Ramaiaha, Dead by Lrs His
1(a) Venkata Laxmamma W/o Late V.Jayarama Reddy, 65 Years
1.(b) Deepa D/o Late V.Jayarama Reddy, W/o Ganga Reddy, 32 years
1(c).Sukanya D/o Late V.Jayarama Reddy, 30 years
2. Prabhakara Reddy S/o Late V.Jayarama Reddy, 35 Years
3. Krishna Reddy S/o Late Ramaiaha, 65 Years

IDR.NO. 1(a) to (c) 2&3 Nagalamadike Hobli, All are R/O.Volluru, pavagada, Taluk.
IDR.NO. 1(b) Now R/at Reddy varipalli, Ramagiri Mandalam, Sathya Sai District, (A.P).
IDR.NO. 3 Now R/at PenuGonda, Taluk Laxanapally, Roddam Mandalam, Sathya sai District (A.P).

PAPER PUBLICATION

Where as the above named D.H.R. Have failed the above petition aganist the J.D.R's for execute the sale deed. The J.D.R.No.1(b) ie Deepa D/o Late V.Jayarama Reddy, and W/o Ganga Reddy, 32 Years. & J.D.R No. 3 ie Krishna Reddy S/o Late Ramaiaha, 65 years are hereby appear before the Honurable Court in Person or by the pleader duley instructed and able to answer all material question relating to the said petition at 11.00 A.M. in the after Noon on 10-01-2025 take cause notice that in the event of your failure to appear before the Honourable court on that day the petition shall be heard and determined ex-pair.

Given under my hand and seal of the Court. This the day of 28 November 2024.

Advo for D.H.R. Venkateshappa

BY order of the court Chief Administrative Officer Addl Civil Judge Court, Pavagada

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 29, నవంబర్ 2024

నన్ను ఎవరు ఏమి అడగరాదు అంతా నా ఇష్టం

పై అధికారులకు నేను ఏమి చెప్తే అదే
ఏడి తీరుపై పోలీసులకు ఫిర్యాదు చేసిన సిపిఎం నాయకులు

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని పరాకు వాండ్లపల్లి లో ఉండే పశు వైద్యశాలకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తో పాటు రైతు సంఘం కార్యదర్శి రమణ లు వర్షాకాలంలో పశు వులకు చలి ప్రభావం వలన అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని సిబ్బంది పట్టించుకోవడంలేదని రైతులు మాతో వాపోతున్నారని తెలపడానికి వెళ్లారు. అక్కడ విధులలో ఉన్న ఏడి కేశవయ్య కు ఫిర్యాదు చేసిన వెంటనే దుర్భాషలాడుతూ నా కులం పేరుతో దూషిస్తూ మీరంతా అడుక్కు తినేవారని నన్ను ఎవరు ఏమీ చేయలేరని నేను ఏమి చెప్తే అదే అని పై అధికారులు కూడా నా అధీనంలో ఉన్నారని ఆగ్రహంతో ఊగిపోయాడన్నారు. 15 సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో రైతు సంఘం నాయకులుగా మండలంలో తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై ప్రతి అధికారికి తెలుపుతూ పరిష్కరిస్తున్నామని మాకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు ఎదురుకాలేదని ఏడి తీరుపై తనకల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు మండల కార్యదర్శి శివన్న రమణలు తెలిపారు.

మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర-గోరంట్ల: మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్ జిల్లా పర్యటనలో భాగంగా హిందూపురం పట్టణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ముస్లిం మత పెద్దలు తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ కమిటీ నాయకులు కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు, అదేవిధంగా ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని,ఏ సమస్య వచ్చినా తన దృష్టి తీసుకురావాలని కమిటీ చైర్మన్ ముస్తక్ అహ్మద్ మైనార్టీ నాయకులకు తెలిపారు,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ బాబు తోపాటు ఇతర మంత్రులు ఎంపీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

అలాగే జిల్లాలోని మండలాల వారిగా సమస్యలు తెలుసుకుని మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగు తుందన్నారు,అనంతరం ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భక్తర్ వలి, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మవరం నాగుర్ హుస్సేన్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గోరంట్ల షేక్.ఆజ్మతుల్లా, పుట్టపర్తి మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీక్,హిందూపురం డైమండ్ బాబా,బాషా సాబ్,ముక్తి యార్ వలి అజ్మతుల్లా తో పాటు టిడిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

14 బెటాలియన్ స్పోర్ట్స్ ఈవెంట్‌లో సియూఏపి విద్యార్థులు

విశాలాంధ్ర-అనంతపురం: 14వ బెటాలియన్ ఏపిఎస్ పి జంతులూరు ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్ఏ కోరి ఆదేశాల మేరకు విద్యార్థులు 3వ వార్షిక బెటాలియన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2024లో పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినుల ప్రదర్శన ప్రేక్షకులను, కార్యకర్తలను అలరించింది. 1500 మీటర్ల పరుగులో యూనివర్సిటీ విద్యార్థులు ఆయుష్ ప్రతాప్, శివ కుమార్, మారుతీ వర ప్రసాద్ వరుసగా బహుమతులు గెలుచుకున్నారు. నిహర్షిత, పూజిత, సలోని, రిషిత రంగోలి, మ్యూజికల్ చైర్స్‌లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. 14వ బెటాలియన్ ఏపిఎస్ పి కమాండెంట్ కె.ప్రభు కుమార్, జేఎన్టీయూ, అనంతపురం ఫిజికల్ ఎడ్యుకేషన్లో అసోసియేట్ ప్రొఫెసర్, బి.జోజిరెడ్డి, అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి విజేతలు, రన్నర్లు, పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలిపారు. గౌరవనీయ వైస్ ఛాన్సలర్, సియూఏపి అనుమతితో, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి.రామకృష్ణ రెడ్డి పర్యవేక్షణలో, సియూఏపి విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు సాధించిన విజయాలపై యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ఏ కోరి, ఇన్‌ఛార్జ్ డీన్ ప్రొఫెసర్ సి.షీలారెడ్డి, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొఫెసర్ జి.రాంరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మిడుతల విశ్వనాథ్

విశాలాంధ్ర- ఉరవకొండ: ఉరవకొండ దేవాంగ సంక్షేమ సంఘం నూతన పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక దేవాంగ కళ్యాణమండపం లో పూర్వపు అధ్యక్షులు చంగలి మహేష్ రిజిస్టర్ కాబడిన నూతన కమిటీని ప్రకటించారు. దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మిడుతుల విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కొమ్మసాని బాలచంద్ర, కోశాధికారి నిమ్మల వెంకటరమణ, ఉపాధ్యక్షులు చంగలి మహేష్, సభ్యులుగా ఎంసీ నాగభూషణం, గోపాలం దత్తాత్రేయ, గిద్దలూరు సూర్యనారాయణ, ఉట్టి రామాంజనేయులు, ముక్కర బాలచంద్ర, మిడుతుల సూరజ్ బాబు, నున్న రంగనాయకులు, సాధువు వెంకటస్వామి, నున్న లక్ష్మీనారా యణ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ సభ్యత్వ నమోదుకు రూ.లక్ష అందజేత

విశాలాంధ్ర-రాప్తాడు: ఎమ్మెల్యే పరిటాల సునీత గారి సూచన మేరకు టీడీపీ సభ్యత్వం నమోదు చేయడానికి అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామానికి చెందిన రాప్తాడు నియోజకవర్గం తెలుగురైతు అధ్యక్షులు మారినేని నారాయణ స్వామి తన వంతు బాధ్యతగా రూ.లక్ష నగదును నగరంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మేపకుంట సుధాకర్‌కు గురువారం అందజేశారు. రోజువారీ కూలిపని చేసుకుని జీవించే నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించేందుకు టీడీపీ సభ్యత్వ నమోదు కోసం నగదును అందజేశానన్నారు. కార్యక్రమంలో అనంతపురం రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి పాములాయి రఘు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో శర్మస్ వలి జెండా ఊరేగింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక ఇందిరానగర్ నాలుగో వీధిలోని గురువారం సూఫీ శర్మస్ వలి జెండా ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్గా హ్యెన్నూరు స్వామి కట్ట వద్ద రాత్రి ప్రత్యేక పూజలను నిర్వహించారు. బొమ్మనహాల్ మండలం దర్గా హ్యెన్నూరులో స్వామి ఉరుసు ముగిసిన తరువాత వచ్చే గురువారం రోజున ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. గత 46 సంవత్సరాలుగా ఇక్కడ ఆ పూజలను బోయ వన్నప్ప వంశస్తులు నిర్వహించడం ఆనవాయితీగా సాగుతోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా స్వామి జెండా ఊరేగింపును సందడిగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కుళ్ళాయిస్వామి, బాబు, రామాంజనేయులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, దేశ సేవలో స్ఫూర్తి నిలయం ఎన్‌సిసి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: క్రమశిక్షణ, దేశ సేవలో స్ఫూర్తి నిలయంగా ఎన్‌సిసి నడుస్తుందని 35వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఏం.యెన్ మోనిష్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్‌సిసిపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆధునిక విద్య వ్యవస్థలో ప్రతి విద్యార్థి ఎన్ సి సి లో భాగస్వామ్యం నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, క్రమశిక్షణను నేర్చుకుని అవకాశం కల్పిస్తున్నారు. కార్యక్రమంలో ఎన్‌సిసి లెఫ్టినెంట్ డా. నవీన్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ లోగనాథన్, విద్యార్థులు పాల్గొన్నారు.

గోళ్ల పంచాయతీలో చేపల చెరువు వేలం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: మండల పరిధిలోని గోళ్ల పంచాయతీలో రెండు చెరువుల చేపల పెంపకానికి అనుకూలంగా ఉండడంతో వేలం పాటను గురువారం గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈఓఆర్డి రంగనాయకులు తెలిపిన వివరాల మేరకు సిబాయి చెరువును 2.50 సాంబశివ వేలం పాట పాడగా, సిబ్బిరెడ్డి చెరువు 45 వేలకు బి హనుమంతరాయుడు దక్కించుకున్నారు. వేలంపాట పాడిన వారికి ఏడాది కాలపరిమితి ఉంటుందని తెలియజేశారు.

గోకులం షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రభుత్వం సబ్సిడీతో మంజూరు చేసిన గోకులం షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. గోకులం పథకం కింద షెడ్ల నిర్మాణానికి పశువుల పెంపకందార్లకు 90శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందార్లకు 70 శాతం చొప్పున రాయితీలు కల్పిస్తున్నామన్నారు. అర్హులైన చిన్న, సన్నకారు రైతులు అర్హులకు ఉపాధి హామీ పథకం కింద మండలా నికి 25 చొప్పున గోకులం యూనిట్లు మంజూరు చేశామన్నారు. గురువారం ఎర్రగుంట, బండమీదపల్లి గ్రామాల్లో నిర్మిస్తున్న గోకులం షెడ్లను పరిశీలించి మండలంలో ఎన్ని పురోగతిలో వున్నాయని ప్రశ్నించారు. వర్షం వచ్చినప్పుడు ఇళ్ల పైకప్పుపై వచ్చే నీటి ఆదా గురించి ఎం.బండమీదపల్లి గ్రామంలో పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ, టెక్నికల్ అసిస్టెంట్లు పరంధామ, హజరా, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం. సుధాకర్, ఉప్పర రాము తదితరులు పాల్గొన్నారు.

నేడే మంత్రి పయ్యావులతో సీసీ రోడ్ల ప్రారంభం

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని ఎంఎం హళ్లి గ్రామం నుండి ఆత్మకూరు మండలం సిద్దలాపురం గ్రామం వరకు సిసి రోడ్లు పూర్తి అయిన శుభ సందర్భంగా శుక్రవారం ఎం ఎం హళ్లి గ్రామానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విచ్చేయుచున్నట్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు, రూ.2 కోట్లతో రె సిసి రోడ్డు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మండలంలోని టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని కూడేరు మండల స్టోర్ డీలర్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, మాజీ మండల కన్వీనర్ దేవేంద్ర, వన్నూరుస్వామి, అక్కులన్న, కొండ, టింగ్, కోరారు.

పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సోమనాథ్ గౌడ్ పాల్గొన్నారు. మండలంలోని గోవిందవాడ గ్రామంలో గురువారం రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. కేవలం 100 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా రూ.5 లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర-పుట్లూరు : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాల యంలో సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘసేవకుడు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గ్రంథాలయాధికారి జి.కృష్ణ, జిల్లా ఓబీసీ నాయకులు రామ్‌చరణ్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయా ధికారి జి.కృష్ణ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, సంఘసేవ కుడు జ్యోతిరావ్ గోవిందరావ్ పూలే అన్నారు. పూలే దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదిశేషు ఎర్రిస్వామి యాదవ్, పుల్లయ్య, చిన్న ఆంజనేయులు, పెద్దిరాజులు, రంగన్న పాల్గొన్నారు.

షేక్ బాబ్జాన్‌ని సన్మానించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని దిగువ గూటిబైలు గ్రామస్తులు తన నివాసంలో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో ఆయనను సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ జిల్లా నాయకులు జయరాములు, దంపెట్ల చిన్న ఇరగప్ప, భాకరాపేట రామంజులు,కృష్ణమూర్తి, రెడ్డప్ప, చెన్న రాయుడు ఉన్నారు.

సచివాలయంను తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని వెలిచలమల సచివాలయంను ఎంపిడివో అంజినప్ప గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. హౌస్ హెూల్డ్ జియో కోఆర్డినేట్ సర్వే,ఎం ఎస్ ఎం ఇ సర్వే మరియు స్వర్ణ పంచాయతీ హౌస్ టాక్స్ డేటా ఎంట్రీ పనులను పరిశీలించారు. అన్ని పనులు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయానికి నిర్ణీత సమయం లో హాజరు కావాలని,ప్రతి రోజూ మూడు సార్లు బయో మెట్రిక్ అటెండెన్స్ వేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ఘనంగా పూలే వర్ధంతి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తిలోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి కార్యాలయంలో సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి సంఘసంస్కర్త, సామాజికతత్వవేత్త, దళిత,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన పోరాట యోధుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. పూలే ఆశయ సిద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ సిబ్బంది హరిత, గాయత్రి ,దివ్య, భారతి, ఎస్.రమేష్, జి.రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు గ్రంథాలయంలో

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు గ్రంథాలయం నందు గురువారం ఆ శాఖ అధికారి ఆర్ మల్లికార్జున ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అంచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు తను అండగా నిలిచాడు. అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించారు. స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీరాములు , జయప్ప శివప్ప బంగారు చలపతి స్వామి, గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌పై అవగాహన

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణపై స్థానిక జడ్పీ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామాంజులు యాదవ్ అధ్యక్షతన అవగాహన కల్పించారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కు విద్యార్థులను తీసుకువెళ్లి అక్కడి పరిస్థితులపై అవగాహన కల్పించారు. ట్రాన్స్ఫార్మర్ ఫంక్షన్ ఫీడర్ పై ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శివయ్య, రమణా నాయక్,రమణయ్య, మురళి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అనధికార కుళాయిల క్రమబద్ధీకరణ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అధికారికంగా కుళాయి కనెక్షన్లు తీసుకున్న వారికి కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అధికారులు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారు. కొత్తగా కులాయి కనెక్షన్ తీసుకోవాల్సిన వారికి కూడా డిపాజిట్ చేసుకుంటే తక్షణం కనెక్షన్ ఇస్తామని భరోసా ఇచ్చారు. వారం రోజులుగా స్పెషల్ డ్రై వ్ చేయబడుతూ మున్సిపాలిటీలో వ్యక్తిగత కుళాయిల కనెక్షన్లకు దరఖాస్తులు తీసుకుంటున్నారు. వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి అనధికారికంగా కుళాయి కనెక్షన్ తీసుకున్న వారికి నోటీసులిచ్చి రెగ్యులర్ చేసుకోవాలని సూచిస్తున్నారు. జలజీవన్ పథకం కింద రాబోవు రోజుల్లో ఇంటింటికి మంచినీటి పథకాన్ని అందిస్తామని చెప్పారు.

ఆలూరు అనూరాధకు పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-జెఎన్టియుఏ : వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఆలూరు అనూరాధ హిందీ విభాగంలో డాక్టరేట్ (పిహెచ్‌డి) అవార్డు సాధించింది. సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య రాంప్రకాష్ నేతృత్వంలో ఉత్తర భారత దేశంలో హిందీ ప్రముఖ దళిత సాహిత్య రచనాకారులు, కవి జయప్రకాష్ కర్దం, తెలుగు ప్రముఖ దళిత సాహిత్యరచనా కారులు,కవి, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఆచార్య కొలుకులూరి ఇనాక్ కథలలో దళిత సమాజం స్థితిగతులు అన్న అంశంపై పరిశోధన పత్రాలు ప్రదానం చేశారు.

భక్తిశ్రద్ధలతో మారమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో కైరేవు గ్రామంలో గ్రామ దేవత మారెమ్మ దేవి విగ్రహ, శిఖర,కలశం గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆలయ అర్చకులు చేత దేవాలయానికి పూలమాలలో సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, కలశం స్థాపన పూజలో పాల్గొని అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలని మనసారా కోరుకున్నారు. కార్యక్రమానికి వైసిపి నాయకుడు తలారి వెంకటేశు లు, సర్పంచ్ లక్ష్మీదేవి, గంగాధర, ఎంపీపీ భీమేష్, ఆంజనేయులు, ఎమ్మెస్ రాయుడు ఆదిశేషం, మహేష్ , ప్రతాప్, తలారి తిమ్మరాజు, రంగనాథ్ శెట్టి శ్రీరాములు, గ్రామస్థులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

విశాలాంధ్ర-బెలుగుప్ప: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని సిఐ గౌస్ ఎస్ఐ శివ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్డు నిబంధనను పాటించకపోతే తరచు ఆటో ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుం టున్నారు. ఇకనుంచి నిబంధనలను పాటించాలని సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో లయన్స్ లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో లయన్స్ క్లబ్ కార్యాలయంలో గురువారం ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది లయన్స్ క్లబ్ అధ్యక్షులు చెల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ. మా లయన్స్ , లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రతినెల చివరి గురువారము ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, దీనికి బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ, వెనుకబడిన యాడికి మండల గ్రామ ప్రజలందరికీ ఉచితంగా ఈ కంటి ఆపరేషన్లు నిర్వహించడం నిజంగా చాలా సంతోషంగా ఉందని, ఈ శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికైన 26 మందిని ఉచితంగా బస్సులో బెంగళూరుకు తీసుకొని వెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి మరల ఉచితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు చెల్లా సూర్యనారాయణ రవి ప్రసాద్, సత్యనారాయణ, ఇస్మాయిల్, ప్రసాద్, శేషానంద రెడ్డి, కులశేఖర్, కత్తి రమేష్, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఐని కలసిన సిపిఎం.నాయకులు..

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు పోలీస్ స్టేషన్ కు నూతన సిఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన సిఐ రాజును గురువారము సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయనను కలిసి శాలువాలతోసన్మానించి పుష్పగుచ్ఛాలు అంద చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు వీరప్ప, రాధాకృష్ణ, ఇతరులు వీరంజినేనే యులు, గోవిందులు, సిఐ రాజును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన

విశాలాంధ్ర-పుట్టపర్తి : మున్సిపాలిటీ పరిధిలోన గణేష్ సర్కిల్ నందు ఐసీడీఎస్, సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో "బాల్య వివాహ ముక్త్ భారత్" కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం తొలుత అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు,వైద్య సిబ్బంది తదితరులు కలిసి కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ సిడిపిఓ గాయత్రి , సమతా ఫౌండేషన్ ఎన్జీవో కమ్యూనిటీ మొబిలైజర్ శోభ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు ఉన్న బాల, బాలికలకు ఎట్టి పరిస్థితు లలోనూ పెళ్లి చేయకూడదని తెలియజేశారు. విద్యార్థులకు బాల్యవివాహాలు చేసుకుంటే కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరూ గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతీదేవి, హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ఓ నగేష్ ,సిబిహెచ్.వి రాజేశ్వరి ఏఎన్ఎంలు, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

పూలే వర్ధంతికి ఘన నివాళులు

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలోని విద్యార్థులు ప్రిన్సి పల్ వరప్రసాద్ కలసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళా శాల బాలికలు ఉపాధ్యాయుల బృందం తదితర సిబ్బంది పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే ఆశలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతీరావ్ పూలే వర్ధంతికి ఘన నివాళి...

విశాలాంధ్ర-పెనుకొండ : పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది, మహాత్మా జ్యోతి రావ్ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడని, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారని ,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని మతాలు, కులాల పేద ప్రజల అభ్యున్నతి కి కృషి చేశాడని టీడీపీ నాయకులు తెలిపారు, కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు,నారాయణస్వామి, చంద్రమౌళి, వెంకట రాముడు, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మండల రూరల్ కన్వీనర్ సిద్దయ్య, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కౌన్సిలర్ గిరి,రామలింగ, నరేంద్ర, పులుగుర శ్రీనివాసులు, బోయ నంజుండ కురబ నంజుండ సూరి, గోపి, చెన్న రాయుడు, లక్ష్మీదేవమ్మ, శ్రీదేవి సుబ్రమణ్యం మల్లికార్జున పాల్గొన్నారు.

ఉత్తమ గ్రంథాలయ అధికారికి సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా తొలత నివాళులు అర్పించారు. తర్వాత ఉత్తమ గ్రంథాల అధికారి మహబూబ్ బాషాను ఘనంగా సన్మానించారు, సన్మాన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ యొక్క చేతులు మీదుగా ఆగస్టు 15న మహబుబ్ బాషా ఉత్తమ గ్రంథాలయ అధికారిగా అవార్డు తీసుకోవడం మన పెనుకొండకు ఎంతో గరవకారణం అని అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఉత్తమ గ్రంథాలయ అధికారి అయిన టువంటి మహబూబ్ బాషాని మన సన్మానించుకోవడం ఎంతో గర్వకారణమైన విషయం అన్నారు,మంచిస్వభావి,గ్రంథాలయంలోని పుస్తకాలను పరిరక్షిం క్షిచడం, ప్రాచీన గ్రంధాలను బద్రపరచడం.పాఠకుల యొక్క సంఖ్యను పెంచడంలోనూ గ్రంథాలయం పరిశుభ్రంగా ఉంచడంలోని గ్రంథాల యాన్ని విద్యార్థులకు ఉపయోగ కరంగా మలచటంలోను, పాఠకుల ఆద రణ పొందడం లోను, పాఠకులకు అందుబాటులో కావాల్సిన పుస్తకాలని భద్ర పరచడంలోను. నియమ నిబంధనలను పాటిస్తూ గ్రంథాలయయాన్ని అన్ని విధాలుగా అందరికీ అందు బాటులోకి తీసుకు రావటంలో చాలా కృషిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఎస్ మూర్తి, నంజుండ ఇమ్రాన్, పెద్దన్న, రామాంజ నేయులు, నారాయణ, జాఫర్ వలి పాన్ భాష, ప్రతాపరెడ్డి, శివ, నరసింహులు, గ్రంథాలయ పాల్గొన్నారు.

మహిళా అభ్యుదయ ప్రదాత జ్యోతిరావు పూలే..

వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర

విశాలాంధ్ర-పెనుకొండ: మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని, తాడేపల్లిలోని వైఎస్ ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగి రమేష్, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, మాట్లాడుతూ, మహిళ అభ్యుదయానికి ఆనాటి కాలంలోనే జ్యోతిరావు పూలే ముందడుగు వేశారు అని పేర్కన్నారు దురాచారాలు, మూఢనమ్మకాలు, సతి సహగమనం వంటి వాటికి వ్యతిరేకంగా. మహిళలను అభ్యుదయపరిచిన గొప్ప సంఘ సంస్కర్త అని తెలిపారు,

స్త్రీలకు విద్య ఎందుకు అంటున్న రోజుల్లోనే మహిళల కోసం పాఠశాలలను ప్రారంభించి. వారి అభ్యుదయానికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఆయన అడుగుజా డల్లోనే పయనిస్తూ మహిళలువిద్య లోనే కాకుండా అన్ని రంగాల్లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.